క్లుప్తంగా

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి


కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సుశీలాదేవి

రాజాపేట : ఉచిత కంప్యూటర్ శిక్షణను నిరుద్యోగ యువతి, యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆరుట్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఆరుట్ల సుశీలాదేవి అన్నారు. మండలంలోని రఘునాథపురం గ్రామంలో ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మనోజ్‌కుమార్, మాధవరెడ్డి, పల్లె సంతోష్ గౌడ్, కంటుకం వెంకటేశం, చెన్న నర్సింగరావు, స్వామి పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీగా బిక్కునాయక్

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సమావేశం నిర్వహించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీగా బిక్కునాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ స మావేశంలో పీడీలు లింగయ్య, భావన, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

దివీస్ సేవలు అభినందనీయం

వలిగొండ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దివీస్ పరిశ్రమ అందస్తున్న సేవలు అభినందనీయనమి ప్రధానోపాధ్యాయుడు సత్యనా రాయణ అన్నారు. మండలంలో గొల్లపెల్లిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో నోటుపుస్తకాలు, స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు అను, శ్రీను, దివీస్ ప్రతినిధులు సాయికృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపుకార్డులు ఇవ్వాలి

ఆలేరురూరల్ : గ్రామీణ కళాకారులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని దుర్గమ్మ గుడి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు కోలాట ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలేంద్ర, కల్లెపు ఆండాలు, పుట్టల నర్సమ్మ, శ్రీలత, కవిత, ఉమ, రేణుక పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనులు ప్రారంభం

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీలో రూ.10 లక్షలతో నిర్మించనున్న డ్రెయినేజీ నిర్మాణ పనులను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ వెంకటయ్య పాల్గొన్నారు.

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

గుండాల : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులకు యూటీఎఫ్ సభ్యత్వాన్ని అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటాచారి దర్శనం వెంకన్న, యాదయ్య, రాజ్‌కుమార్, పాల్ పాల్గొన్నారు.

కాలువ గండి పూడ్చివేత

వలిగొండ : మండలకేంద్రంలోని అక్కా చెల్లెళ్ల చెరువు కాల్వకు అడ్డంగా ఓ రియల్టర్ పైపుల వేసి పూడ్చడంతో కాల్వకు గండి పడింది. శుక్రవారం నీటిపారుదల శాఖ అధికారులు కాలవ్కు పడిన గండిని పూడ్చి వేయించారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

నూతన కమిటీ ఎన్నిక

ఆలేరురూరల్ : మండల కేంద్రంలో పీఆర్‌టీయూ మండల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గడసంతల మధుసూదన్(జెడ్పీ హెచ్‌ఎస్, శారాజీపేట), ప్రధాన కార్యదర్శిగా నారెడ్డి దశమంతరెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడి మాదాని జోసెఫ్, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలిగా కె.ఉషారాణి, కార్యదర్శి రాణి ఎన్నికయ్యారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని కౌన్సిలర్ కొంగరి కృష్ణ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ 2వ వార్డులో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. డ్రెయినేజీల్లో బ్లీచింగ్ చల్లించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్, ఆర్పీలు, ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

బొమ్మలరామారం : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని తపస్ రాష్ట్ర కార్యదర్శి సి.వి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన తపస్ సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి భాస్కర్,మండల అధ్యక్షులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, స్వామి, కృష్ణమూర్తి, జగన్ భాస్కర్, నర్సింహ్మా, సంధ్యారాణి, రవీందర్ పాల్గొన్నారు.

క్షణక్షణం.. భయం భయం



రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శిథిలావస్థలో ఉన్న భవనం, కూలిపోయిన తరగతి గదులు

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన పలు భవనాలు శిథిలా వస్థకు చేరాయి. శిథిలావస్థకు చేరిన ఈ భవనాలను కొ న్నేళ్లుగా వినియోగించడం లేదు. అయితే కళాశాలలో వివిధ కోర్సుల్లో చదువుకునే నాలుగు వందల మంది విద్యార్థులు ఈ భవనాల సమీపం నుంచే వెళ్లాల్సి ఉంటుంది. దీంతో శిథిలావస్థలో ఉన్న భవనాలు ఎప్పుడు కూలిపోతాయో తెలియక విద్యార్థులు క్షణక్షణం భయం భయంగా గడుపుతున్నారు. కళాశాల ఆవరణలో కూలడానికి సిద్ధంగా ఉన్న భవనాలను తొలగించి వాటి స్థానంలో కొత్త భవనాలను నిర్మించాలని విద్యార్థులు కోరుతున్నారు.


కళాశాలలో శిథిలదశకు చేరిన స్టాఫ్‌రూమ్‌ల వెనుకభాగం

ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం


కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శుక్రవారం స్థానిక రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. అనంతరం కక్కిరేణి గ్రామంలో కన్‌స్ట్రక్షన్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, పీఏసీఎస్‌చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, సీనియర్‌అసిస్టెంట్ గాలయ్య, ఆర్‌ఐలు శోభ, రాజేశ్వర్ మండల కాంగ్రెస్‌అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జినుకల ప్రభాకర్, గంగుల వెంకటరాజిరెడ్డి, పూస బాలకిషన్, గుత్తా నర్సిరెడ్డి, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, గోదాసు శిరీషాపృథ్వీరాజ్, మడూరి జ్యోతీ, గాదె శోభారాణి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామంలో బెస్ట్‌సేవాసొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెస్ట్‌సేవాసొసైటీ వ్యవస్థాపకుడు బుక్కా ఈశ్వరయ్య, మండల విద్యాధికారి వి. శ్రీధర్‌రెడ్డి , ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, బి.ఉపేందర్‌జీ, మాజీసర్పంచ్ పిట్ట క్రిష్ణారెడ్డి, ఆర్గనైజర్ వేముల సైదులు, మిర్యాల రామక్రిష్ణ, ఉపాధ్యాయులు గణేష్, రాజన్ బాబు, భద్రయ్య, ఉమ, సుధ పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కుర్చీలు, భోజనం ప్లేట్లు అందజేత

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో గురుకుల పాఠశాలలో పీఈటీగా పని చేస్తున్న మెంట రాజు శుక్రవారం కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రానికి సమకూర్చిన కుర్చీలు, భోజనం ప్లేట్లు, పలకలు శుక్రవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జయశ్రీ, పైళ్ల సోమిరెడ్డి, జి.లక్ష్మీనర్సింహా రెడ్డి, పట్టణ, మండల శాఖల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, రామచంద్రు, అన్నెపు పద్మ, కురుమిల్ల ప్రమీల, ముద్దం జయశ్రీ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : మోత్కూరు పట్టణంలో వచ్చే విద్యాసంవత్సరం నాటికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యా వ్యవస్థలో బోధన సక్రమ మార్గంలో జరగాలన్నారు. కళాశాలకు అవసరమైన మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రభా జస్టిస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకన్న, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహ్మారెడ్డి, నాయకులు, కళాశాల బోధన లెక్చరర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన

మున్సిపల్ కేంద్రంలోని ఆరెగూడెం రోడ్డు వెంట ఉన్న జూనియర్ కళాశాల ఆవరణలో అమృత్ 2.0 పథకంలో భాగంగా నిర్మించనున్న వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే మందుల సామేల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత్ పథకంలో నిర్మిస్తున్న వాటర్ ట్యాంకులతో మున్సిపల్ ప్రజలకు నీటి కష్టాలు తీరుతాయన్నారు. తాగు నీటి ఎద్దడి రాకుండా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కమిషనర్ సి.శ్రీకాంత్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాడ్గుల యాదిరెడ్డి కాంస్య విగ్రహం ఆవిష్కరణ


మాడ్గుల యాదిరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త మాడ్గుల యాదిరెడ్డి కాంస్య విగ్రహాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాడ్గుల యాదిరెడ్డి ఆశయాలను కొనసాగించాలన్నారు. అనంతరం పలువురు యాదిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక మాజీ మంత్రి బంగారప్ప, ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మాడ్గుల వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, నాయకులు కోట మల్లారెడ్డి, చిట్టిపోలు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, రవీందర్‌రెడ్డి, పాక మల్లేశ్, పక్కీరు మల్లారెడ్డి, మన్నె పద్మారెడ్డి, యాదిరెడ్డి, సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళి


మోత్కూరు : సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


యాదగిరిగుట్ట : ఏచూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరిటౌన్ : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సంతాపం తెలుపుతూ శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, మాయ కృష్ణ, ఎల్లయ్య, అంజయ్య, రవి, నాగమణి, లలిత, రాంబాబు పాల్గొన్నారు.

వలిగొండ : సీతారాం ఏచూరి మృతికి సంతాపం తెలుపుతు మండలంలోని గోకారం, తుర్కపల్లి, వర్కట్‌పల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, సురేందర్, మెరుగు వెంకటేశం, కవిడే సురేష్, బాలరాజు, మెట్టు రవీందర్ రెడ్డి, శ్రీరాములు, స్వామి, ఐలయ్య, పబ్బు నారాయణ, రామస్వామి, బుచ్చిరెడి పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి శుక్రవారం పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో సిద్దులు, బాబు, కనకయ్య, కిష్టయ్య, చంద్రయ్య, మల్లయ్య, నర్సింహులు, సత్తయ్య, నర్సిరెడ్డి, బాలయ్య పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రలో సీతారాం ఏచూరి చిత్ర పటానికి శుక్రవారం పలువురు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజు, సత్యానారాయణ, పి.అంజయ్య, బాలయ్య, సోమయ్య పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని హన్మాపురం, బస్వాపురం, అనాజీపురం, నమాత్‌పల్లి గ్రామాల్లో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఏదునూరి మల్లేశం, అన్నపూర్ణ, కృష్ణ, మాజీ సర్పంచ్ బొల్లెపల్లి కుమార్, మోటె ఎల్లయ్య, వెంకటేశ్, బాలయ్య, కిష్టయ్య, సుర్పంగ ప్రకాష్, బండి శ్రీను, మల్లేశ్, రాగల రాజేశ్వర్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో సీతారాం ఏచూరి మృతికి సంతాపం తెలుపుతు శుక్రవారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోనూరి నర్సిరెడ్డి, బచ్చనగోని గాలయ్య, దోడ యాదిరెడ్డి, గుంటోజు శ్రీనివాసాచారీ సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి, కురుమిద్ద శ్రీనివాసు, అంజయ్య, రుద్ర రాములు, నర్సింహ, భిక్షం, గాలయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : సీతారాం ఏచూరి మృతికి సంతాపం తెలుపుతు మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీలో శుక్రవారం ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, రాములమ్మ, పట్టణ కార్యదర్శి కూరపాటి రాములు, మెతుకు అంజయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి శుక్రవారం పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకుడు గూడురు అంజిరెడ్డి, బాల్‌నర్సింహ, కోట రాంచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, గూడురు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, కృష్ణారెడ్డి, లాలయ్య, భిక్షపతి, రాంరెడ్డి, లక్ష్మయ్య, జగన్, మల్లారెడ్డి, జంగారెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి సీతారాం మృతికి సంతాపం తెలుపుతు శుక్రవారం మండల కేంద్రంతో పాటు పల్లెర్ల, కూరెళ్ల గ్రామాల్లో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో వేముల భిక్షం, రచ్చ గోవర్ధన్, చెరుకు మల్లేశం గౌడ్, సత్తయ్య, స్వామి, గోపాల్‌రెడ్డి, రమేష్, రాములు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరాస్తాలో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. బుర్ర అనిల్ కుమార్, వల్లంభట్ల శ్రీనివాస రావు, ఎల్లయ్య, బండి సోమయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం : సీతారాం ఏచూరి మృతికి సంతాపం తెలుపుతూ మండల కేంద్రంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ర్యాకల శ్రీశైలం, వెంకటేష్, పున్నమ్మ, భారతమ్మ, సత్యనారాయణ, భిక్షపతి, బాల్ నర్సింహ, నర్సమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం సీతారాం ఏచూరి సంతాప సభను నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మంగ నర్సింహులు , పోత్తెగౌడ్, భాస్కర్ రెడ్డి, లతీఫ్, ఎస్‌కే షరీఫ్, ఈశ్వర్ రెడ్డి, నల్ల మల్లయ్య, లింగం పాల్గొన్నారు.

కుంకుమార్చనలు.. అన్నదానాలు, శోభాయాత్రలు


భువనగిరి : సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు


చౌటుప్పల్ : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నాయకులు


భూదాన్‌పోచంపల్లి : గణేశ్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు


ఆలేరురూరల్ : సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు


రామన్నపేట : కుంకుమార్చన పూజలో పాల్గొన్న మహిళలు


రామన్నపేట : ఇస్కిళ్లలో నెలకొల్పిన గణపతి వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం


మోత్కూరు : గాంధీనగర్ కాలనీలో గణనాథుడి వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సామేల్


భువనగిరి : గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు


మోటకొండూర్: ముత్తిరెడ్డిగూడెంలో పూజలు చేస్తున్న నాయకులు


వలిగొండ : గణేశ్ మండపం వద్ద అన్నదానం చేస్తున్న గాంధీ అసోసియేషన్ సభ్యులు

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

గుండాల: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీవో జ్యోత్స్న అన్నారు. శుక్రవారం మండలంలోని కొమ్మాయిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే పిల్లల ఎదుగుదల బాగుంటుందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాకుపాషాభేగం, అంగన్‌వాడీ టీచర్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పోషకాహారంతో పాటు, పూర్వ ప్రాథమిక విద్యను అందించడం జరుగుతుందని సీడీపీఓ వి.వెంకటరమణ అన్నారు. శుక్రవారం కొమ్మాయిగూడెం అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారం ప్రాధాన్యతను తల్లులకు వివరించారు. పలువురు చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు హేమలత, బాలమణి, బీసీ అశోక్, ఏఎన్‌ఎం మంజుల, టీచర్లు సత్యవతి, ప్రతిభాభారతి, వీఓ సురేఖ పాల్గొన్నారు.


రామన్నపేట : కొమ్మాయిగూడెంలో మాట్లాడుతున్న సీడీపీఓ వెంకటరమణ

13మడిగలకు వేలం పాట


మాట్లాడుతున్న ఉప్పల శ్రీనివాస్

చౌటుప్పల్ : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో నూతనంగా నిర్మించిన వాణిజ్య భవన సముదాయంలోని 13 మడిగెలకు శుక్రవారం మార్కెటింగ్ శాఖ వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్ సమక్షంలో వేలంపాట నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, చౌటుప్పల్ మార్కెట్ పర్సన్ ఇంచార్జి పద్మావతి, నల్లగొండ డీఈ అశోక్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇళ్లు నిర్మించుకోవాలి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీలో ప్రభుత్వం నుంచి పట్టాలు పొందిన లబ్ధిదారులు తమ ఇళ్ల స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోవాలని మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ అ న్నారు. శుక్రవారం కాలనీలోని ఇళ్ల స్థలాలను పరిశీలించారు. ఇంటి నిర్మాణం చేసుకోకుంటే ఆ స్థలాలకు సంబంధించిన పట్టాలను రద్దు చేసే విధంగా తీర్మాణం చేస్తామని తెలిపారు.

విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలి

చౌటుప్పల్ రూరల్: విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ ఎల్.యశోద అన్నారు. మండలంలోని తుఫ్రాన్‌పేట గ్రామంలోని సాంఘీక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాలలో శుక్రవారం జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డీఐఓ రామకృష్ణ, డాక్టర్ సుమన్‌కళ్యాణ్, ప్రిన్సిపాల్ కవిత, డాక్టర్ సంపత్,డాక్టర్ స్వప్న, మనోహర్, మధుమోహన్, సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారోత్సవాలు

మోటకొండూర్: మండలవ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో రెడ్డిగట్టు శేషయ్య, కాటేపల్లి వద్ద మచ్చ శ్రీహరి, ముత్తిరెడ్డిగూడెంలో శనగరం సత్తయ్య, కొమ్మగాని స్వామి, బండి జగన్నాథం, మాటూర్‌లో రామచంద్రయ్య, కొళ్ల పాపయ్యల స్థూపాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, గాదెగాని మాణిక్యం, ఆలేటి బాలరాజు, ఉప్పల ముత్యాలు, ముసుగు పెంటారెడ్డి, నరసింహ, రాధమ్మ ఉన్నారు.

తెలంగాణ భాష, యాసను రక్షించుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ భాష, యాసను రక్షించుకోవాలని ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని జూలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాకవి కాళోజీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖనం, పద్యపఠనం, కథాకథనం పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. మనోహర్, బి. వీరాచారి, సునిత, సహజీవన్, వెంకన్న, రామ్మూర్తి, మంజుల, సుమని, అచ్చిరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలి


అల్వాల రవిని సన్మానిస్తున్న అధ్యాపకులు

భువనగిరి : విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని మహాత్మా గాంధీ యూనివర్శిటీ రిజిస్ట్రార్ అల్వాల రవి అన్నారు. శుక్రవారం స్థానిక జాగృతి డిగ్రీ , పీజీ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పోటీ ప్రపంచానికి అనుగుణంగా కోర్సులు అభ్యసించి ఉద్యోగాలు సాధించాలన్నారు. అనంతరం ఆయనను కళాశాల అధ్యాపకులు సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బోజ్జ సూర్యనారాయణరెడ్డి, కరస్పాండెంట్ ఎస్‌బీ మల్లేశం, చైర్మన్ బాలకృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మణిపాల్‌రెడ్డి, సీహెచ్ నవీన్, అధ్యాపకులు శ్రీధర్, బాలేశ్వర్, ఎల్మారెడ్డి, వెంకటరమణ, బసవరాజు,వేణురెడ్డి, వెంకటేష్,సాయిరాం, ఉపేందర్‌రెడ్డి, జ్యోతి, శ్రావణి, శైలేష్, శంకర్, అన్వర్, మహేష్, నవీన్, రాజు పాల్గొన్నారు.